RNI NO:Title-Code:-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...

సంపుటి - 1 సంచిక - 255 ఆదివారం 29 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



4లో.

**వేర్పాటువాదం..**
**రక్తపాతానికి చోటులేదు**

WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

# మహిళనే యజమాని

**ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం బ్యాంకు ఖాతా, పాన్‌కార్డు సమాచారం అవసరం లేదు: సీఎం రేవంత్ రెడ్డి**

**%కుటుంబ డిజిటల్ కార్డులో మహిళనే ఇంటి యజమానిగా గుర్తించాలన్న సీఎం**

**కుటుంబ సభ్యుల పేర్లు, వివరాలు కార్డు వెనుక ఉండేలా చూడాలన్న సీఎం**

**ఒక గ్రామీణ, ఒక పట్టణ ప్రాంతాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయాలన్న సీఎం**



హైదరాబాద్:సెప్టెంబర్ 28,(జర్నలిస్టు వార్త): కుటుంబ డిజిటల్ కార్డు కోసం బ్యాంకు ఖాతాలు, పాన్ కార్డుల వంటి సమాచారం సేకరించవలసిన పనిలేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కుటుంబ డిజిటల్ కార్డులో మహిళనే ఇంటి యజమానిగా గుర్తించాలన్నారు. కుటుంబ సభ్యుల పేర్లు, వారి వివరాలు కార్డు వెనుక ఉండేలా చూడాలన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులకు సంబంధించి రాష్ట్ర సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై ఈ నెల 25 నుంచి 27 వరకు రాజస్థాన్, హర్యానా, కర్ణాటక, మహారాష్ట్రలలో పర్యటించి అధికారులు చేసిన అధ్యయనంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కార్డుల రూపకల్పలో ఆయా రాష్ట్రాలు సేకరించిన వివరాలు, కార్డులతో కలిగే ప్రయోజనాలు, లోపాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి డిజిటల్ కార్డుల రూపకల్పనపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం ఉన్న రేషన్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఐటీ, వ్యవసాయం, ఇతర సంక్షేమ పథకాలలోని డేటా ఆధారంగా కుటుంబాల నిర్ధారణ చేయాలని సూచించారు. మిగతాది 2లో...




- సంపన్నులకు లభించే న్యాయం సామాన్యులకు అందకపోవడం దురదృష్టకరం
- మెరుగైన సమాజం కోసం మార్పు రావాలి
- నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముర్ము

2లో.

# పేదలకు న్యాయం దక్కేలా చూడండి

# బూచి కాదు.. భరోసా



- మూసీ నిర్వాసితులకు శాశ్వత పునరావాసం, జీవనోపాధి కల్పిస్తాం
- 2026 జూన్‌లోపు నదిలో మంచి నీళ్లు ప్రవహించాలన్నదే సీఎం లక్ష్యం
- పురపాలక ముఖ్యకార్యదర్శి దానకిశోర్

హైదరాబాద్:సెప్టెంబర్ 28,(జర్నలిస్టు వార్త): భవిష్యత్తు తరాల కోసమే హైడ్రా పనిచేస్తుందని, హైడ్రా అంటే బూచీ కాదు.. భరోసా అని.. హైడ్రా అంటే భయంకాదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెప్పారు. పర్మిషన్ ఉ న్న ఏ నిర్మాణాన్ని కూల్చివేయదనీ, ఇండ్లలో కు టుంబాలు నివసిస్తున్న వాటిని కూడా హైడ్రా చర్య లు తీసుకోద ని ఆయన స్పష్టంచేశారు. కూల్చివేత లు ఆగాయంటే ఊరుకోలేదనీ, గ్రౌండ్ వర్క్ చేస్తున్నామనీ, కొన్ని భవనాల వద్ద ఉన్న లీగల్ సమస్యలను క్లియర్ చేస్తున్నామని తెలిపారు. చెరువులో ఇండ్లు కట్టుకోవడం ఎవరికీ హక్కు కాదని, పిల్లలు చదువుతున్నారనే మల్లారెడ్డి, ఒవైసీ, పల్లా రాజేశ్వర్‌రెడ్డి నిర్మాణాలపై ఆగామని రంగనాథ్ తెలిపారు.. మిగతాది 2లో...



# బీజేపీని అధికారంలోకి తేవాలి

- బీజేపీ రాష్ట్ర నేతలకు ఆ పార్టీ జాతీయఅధ్యక్షుడు జేపీ నడ్డా దిశానిర్దేశం
- ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడుతూనే పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టాలని స్పష్టీకరణ
- సభ్యత్వ నమోదుపై సమీక్ష.. 50 లక్షలకుపైగా సభ్యత్వాలకు కృషి చేయాలని సూచన

హైదరాబాద్:సెప్టెంబర్ 28,(జర్నలిస్టు వార్త): కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడుతూనే సభ్యత్వ నమోదును కూడా పూర్తిస్థాయిలో చేపట్టాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా పార్టీ రాష్ట్ర నేతలను ఆదేశించారు. ఈ కార్యక్రమాలను సమాంతరంగా చేపడుతూ వచ్చే ఎన్నికల్లో బీజేపీని రాష్ట్రంలో అధికారంలోకి తెచ్చే లా కృషి చేయాలని సూచించారు. శనివారం బేగంపేటలోని ఓ హెూటల్‌లో సభ్యత్వ నమోదుపై సమీక్షలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ఎన్నికల్లో పోటీ చేసిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలతో నడ్డా సమావేశమయ్యారు.. మిగతాది 2లో...

# కాంగ్రెస్ కొరివితో తల గోక్కుంటోంది

**హైడ్రా కూల్చివేతల్లో అంతా హిందూ బాధితులే**

**కేంద్రమంత్రి బండి సంజ్ సంచలన వ్యాఖ్యలు**



# పేదల కన్నీళ్లపై అభివృద్ధి ఎలా సాధ్యం

**మూసీలో పారుతున్న పేదల కన్నీళ్లు**

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

హైదరాబాద్:సెప్టెంబర్ 28,(జర్నలిస్టు వార్త): మూసీలో గోదావరి నీళ్లు పారిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి.. పేద, మధ్య తరగతి ప్రజల కన్నీళ్లు పారిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వానికి పేదల ఆశీర్వాదాలు ఉండాలని, వారి గోసలు కాదని చెప్పారు. పేదల కన్నీళ్లపై అభివృద్ధి చేయడం ఏంటని ప్రశ్నించారు. మీ సోదరుడికి నోటీసులు ఇచ్చి, పేదల ఇంటికి బుల్డోజర్లు పంపుతారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ లీగల్ సెల్ ప్రతినిధులు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి



హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో హైడ్రా బాధితులతో హరీశ్ రావు సమావేశమయ్యారు. మిగతాది 2లో...

# కమిషన్‌కు తప్పుడు సమాచారం ఇస్తారా?

**ఈఎన్సీ వెంకటేశ్వర్లు తీరుపై పై జస్టిస్ పీసీ ఘోష్ ఆగ్రహం**

హైదరాబాద్,సెప్టెంబర్ 28,(జర్నలిస్టు వార్త): మాజీ ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లుపై జస్టిస్ పీసీ ఘోష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీకెంట్ ఫైల్స్‌పై వెంకటేశ్వర్లు చెప్పిన సమాధానంపై మండిపడ్డారు. తన వద్ద ప్లాన్స్, డిజైన్స్ ఉన్నాయని... కమిషన్‌కు తప్పుడు సమాచారం ఇస్తారా?అని జస్టిస్ ఘోష్ ప్రశ్నించారు. గతంలో కాళేశ్వరం ఈఎన్సీగా పని చేసిన వెంకటేశ్వర్లు శనివారం కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. వివిధ అంశాలకు సంబంధించి ఆయను కమిషన్ ప్రశ్నించింది. ప్రత్యేకంగా మేడిగడ్డ ఆనకట్టకు సీకెంట్ ఫైల్స్ వినియోగించమని ఎవరు సూచించారని కమిషన్ ఛైర్మన్ ప్రశ్నించగా.. సీడీవో సీఈ సూచనల మేరకు ఇలా చేశానని సమాధానమిచ్చారు. దీనిపై కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కమిషన్‌ను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయవద్దని జస్టిస్ ఘోష్ వ్యాఖ్యానించారు. అయితే, తన సమాధానాన్ని సరిచూసుకునే అవకాశం ఇవ్వాలని వెంకటేశ్వర్లు కోరగా.. దీనికి అంగీకరించబోనని తేల్చి చెప్పారు. తగిన దస్త్రాలు సమర్పిస్తే



సవరించుకునే అవకాశం ఇస్తామని అన్నారు. తనకు ఆంగ్లంపై పూర్తిగా పట్టు లేదని వెంకటేశ్వర్లు తెలపగా.. ఆంగ్లంపై పట్టు లేకుండానే కాళేశ్వరం సీఈగా ఎలా పని చేశారని కమిషన్ అసహనం వ్యక్తం చేసింది.

# హిజ్బొల్లా చీఫ్ సయ్యద్ హసన్ నస్రల్లా మృతి

తమ అధినేత హసన్ నస్రల్లా మృతిని నిర్ధారించిన హిజ్బొల్లా
లెబనాన్ రాజధాని బీరూట్ శివార్లలో ఇజ్రాయెల్ వైమానిక దాడులు
శత్రువపై జిహాద్ కు కట్టుబడి ఉన్నామంటూ హిజ్బొల్లా ప్రకటన



2లో.

# బూచి కాదు..భరోసా

(మొదటి పేజి తరువాయి)

పేదలను అడ్డుపెట్టుకొని పెద్దలు తప్పించుకోలేరని హెచ్చరించారు. పేదలు, మధ్య తరగతి వాళ్లకు అన్యాయం చేయాలనే ఉద్దేశం హైడ్రాకు లేదని, ఇప్పటి వరకు వారికి ఏలాంటి అన్యాయం చేయలేదని రంగనాథ్ చెప్పారు. చెరువుల్లో నిర్మాణాలు ఉంటే వాటికి నోటీసులు కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని, అయినా సంబంధిత విభాగాల నుంచి నోటీసులు ఇచ్చి మరీ చర్యలు తీసుకుంటున్నామని రంగనాథ్ తెలిపారు. చిన్న వాళ్లు, పేదలు ఉంటే వాళ్ల జోలికి వెళ్లడం లేదని, టైం ఇస్తున్నామని, వాళ్లకు న్యాయంచేసి చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. పర్మిషన్లు రద్దయిన వాటిని, అనుమతి లేకుండా కట్టిన బిల్డర్‌ను ప్రశ్నించాలని రంగనాథ్ సూచించారు. నిర్మాణాలకు సర్పంచులు అనుమతివ్వరని, సెక్రెటరీ ఇస్తారని, అక్రమంగా అనుమతులు మంజూరు చేసిన వారు విభాగపరమైన చర్యలకు గురయ్యారని ఆయన గుర్తుచేశారు. భూయజమానులకు నోటీసులిచ్చినా.. వాళ్లు లీజుదారులకు చెప్పట్లేదన్నారు. జన్వాడ ఫామ్‌హౌస్ 111 జీవో పరిధిలో ఉన్నందున్న అది హైడ్రా పరిధిలోకి రాదన్నారు. అక్కడి అధికారులు చూస్తారని చెప్పారు.

ప్రజల ఫిర్యాదు ఆధారంగానే కూల్చివేతలు జరుగుతున్నాయని, హైడ్రా సొంత నిర్ణయాలు కాదని మున్సిపల్ శాఖ ప్రధాన కార్యదర్శి -దానకిశోర్ స్పష్టం చేశారు. మూసీనదికి పూర్వ వైభవం తీసుకురావడం కోసమే మూసీనది ప్రాజెక్టును చేపట్టామని వెల్లడించారు. మూసీ నది వెంట ఉన్న పేదలను పారదర్శకంగా మాత్రమే, వారి సమ్మతితోనే, నిన్నటి వరకు 50 కుటుంబాలను, శనివారం రోజున 150 కుటుంబలాను డబుల్ బెడ్‌రూంలకు తరలించామని, 14 ప్రాంతాల్లోని ఇండ్లకు చేర్చామనీ, వీరిని బలవంతగా పంపించడంలేదని ఆయన స్పష్టం చేశారు. సచివాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మూసీనది నిర్వాసితులకు ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ఓ కౌంటర్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

వీరికి సహాయ సహాకారాలను అందించడం కోసం బీసి, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషనలతోనూ సంప్రదింపులు జరుపుతున్నామని, రేషన్‌కార్డులు, ఆధార్ కార్డులు, గ్యాస్ చిరునామాలు మార్చేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నట్టు దానకిషోర్ వెల్లడించారు. మూసీ బాధితుల పిల్లల విద్యాలయాల విషయంలోనూ విద్యాధికారులతో చర్చలు జరుపుతున్నామని, వారికి తగిన పాఠశాలల్లో చేర్పించే చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. డబుల్ బెడ్ రూంలను పూర్తిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని రూ. 700 కోట్లు మంజూరు చేయమన్నాం. అవి రాగానే పెండింగ్‌లోని డబుల్ బెడ్ రూం ఇండ్లను పూర్తిచేసి మూసీ నిర్వాసితులకు అందజేస్తామని చెప్పారు.

నగరంలోని మూసీనదిని క్లీన్ నది, రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్, జీవనోపాధి అనే మూడు అంశాలే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని దానకిషోర్ తెలిపారు. మూసీనది 55 కి.మీ.ల మేర ఉన్నదని, మూసీనదిలో బాపుఘాట్ నుంచి గౌరెల్లి వరకు కారిడార్‌ను నిర్మిస్తున్నామని, దీనికి ఇరువైపుల ర్యాంప్‌లు 1618 వరకు వస్తున్నాయని వెల్లడించారు. దక్షిణ కొరియాలోని సియోల్ నగరంలో ఉన్న హన్ నది తరహాలో, లండన్ నగరంలోని థేమ్స్ నది తరహాలో హైదరాబాద్ నగర మూసీనదిని అభివృద్ధిపరిచి సుందరీకరిస్తామని చెప్పారు. పారిస్(ఫ్రాన్స్)లోని సియేన్ నది వెంట ఉన్న వ్యాపార కేంద్రాల తరహాలోనే మూసీ నది వెంట వ్యాపార కేంద్రాలను ఏర్పాటు చేసి నగర హాకర్లను అక్కడకు తరలించాలనే ప్లాన్ ఉన్నట్టు దానకిషోర్ తెలిపారు.

అక్టోబర్ నెలలో దక్షణ కొరియాకు వెళ్ళి అక్కడి నదులను అధ్యయనం చేసి రానున్నామని ఆయన తెలిపారు. ఈ టూర్ లో మూసీ పరివాహక ప్రాంత ఎమ్మెల్యేలు, మేయర్, కార్పొరేటర్లు ఉంటారన్నారు. మూసీ ప్రాజెక్టు కోసం ఏఐడిబి నుంచి రూ. 7000 కోట్లను రుణంగా తీసుకోబోతున్నామని వెల్లడించారు. 2026 నాటికి మూసీనదిలో మంచినీరు ప్రవహించేలా ఎస్‌టిపిలను ఏర్పాటు చేసేందుకు రూ. 10 వేల కోట్లు వెచ్చించనున్నది ప్రభుత్వమని అన్నారు. మూసీనదికి ప్రత్యేకంగా ఇంటిగ్రేటెడ్ మాస్టర్‌ప్లాన్ ను రూపొందిస్తున్నామని, ఇందుకు ఇంటర్నేషనల్ ఏజెన్సీలను పిలుస్తున్నామని దానకిషోర్ తెలిపారు. ఈ ఏజెన్సీలు మూసీ సుందరీకరణకు ప్రతినాలుగు మాసాలకొక ప్లాన్ అందిస్తారనీ, ఆ ప్లాన్ ప్రకారంగా పనులు చేసుకుంటూ వెళ్తుంటామని ఆయన పేర్కొన్నారు.

పరిపాలనా వ్యవస్థలో లోపాలున్నాయి. మునిసిపాలిటీలు మంజూరు చేసిన అనుమతులకు అత్యంత విలువ ఉన్నది. చెరువుల ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ల ఖరారులో కొంత సందిగ్ధత నెలకొన్నదనీ, అధికారులు మంజూరు చేసిన అనుమతులనే తుదిగా తీసుకుంటామని దానకిషోర్ స్పష్టంచేశారు. వచ్చే రెండుమూడు రోజుల్లో కొత్త సిస్టంను అమలు చేయబోతున్నామని, మనం కంప్యూటర్ ముందే కూర్చుని 'త్రీడి' కళ్ళజోడు పెట్టుకుని మౌస్‌ను కదిలిస్తూ ఉంటే మన ప్లాట్, ఇండ్లు, భూమి ఏ సర్వే నెంబర్‌లో ఉన్నది. ఏ చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లో ఉన్నది లేనిది..? వంటి విషయాలు తెలుసుకోవచ్చని దానకిషోర్ వెల్లడించారు. దీంతో మన భూమి సర్వే నెంబర్ కూడా స్పష్టంగా తెలిసిపోతుందని ఆయన తెలిపారు. ఇదే సాంకేతిక వ్యవస్థను కూడా రెరాలోనూ అమలు చేయబోతున్నామని తెలిపారు. దీంతో అనుమతుల మంజూరులో ఏలాంటి లోపం, పొరపాటు లేకుండా ఉంటుందని, హైడ్రా కూడా త్వరలోనే వెబ్‌సైట్ ఏర్పాటు చేయనున్నదని, దాని ద్వారా కూడా చెరువుల వివరాలు సమగ్రంగా తెలుస్తాయని దానకిషోర్ తెలిపారు.

# పేదలకు న్యాయం దక్కేలా చూడండి

హైదరాబాద్:సెప్టెంబర్ 28,(జర్నలిస్టు వార్త):
ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం సాంకేతికంగా ఎన్నో మార్పులు వొస్తున్నాయని, న్యాయ వ్యవస్థ కూడా కృత్రిమమేధను మరింత ఉపయోగించుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్మ అన్నారు.

కృత్రిమ మేధ పేదలకు అందుబాటులోకి రావాలని, వారికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. ధనికులతో పోలిస్తే పేదలు న్యాయం పొందలేక పోతున్నారని.. మెరుగైన సమాజం కోసం ఈ విధానంలో మార్పు రావాలని రాష్ట్రపతి ఆకాంక్షించారు.

స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ న్యాయబద్ధంగా సత్యాగ్రహ దీక్ష చేసి ఆదర్శంగా నిలిచారని ముర్మ అన్నారు. నిబద్ధత, పారదర్శకంగా పనిచేస్తే న్యాయవాద వృత్తిలో ఎంతో ఎత్తుకు ఎదగొచ్చని తెలిపారు. నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 21వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పీహెచ్‌డీ, ఎల్ఎల్ఎంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకాలు అందించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మ, స్నాతకోత్సవ ప్రసంగంలో చట్టంలోని వివిధ రంగాలలో నల్సార్ కృషిని ప్రశంసించారు. ప్రధానంగా నల్సార్ జంతు సంరక్షణ చటాల గురించి చేస్తున్న కృషిని ప్రస్తావించారు. ఒడిశా ప్రభుత్వంలో తాము మత్స్యశాఖ, జంతు వనరుల అభివృద్ధి మంత్రిగా ఆమె గతంలో పనిచేసిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, జంతువుల రక్షణ, సంక్షేమం గురించి ప్రజలను చైతన్యం చేయడంలో ఈ జంతు సంరక్షణ చట్టాల అవగహన అత్యవసరమని అన్నారు.భారతదేశంలోని ప్రాచీన భారత పరిపాలన, న్యాయ సంప్రదాయాలను గురించి మాట్లాడారు. కౌటిల్యుని అర్థశాస్త్రంలో, ప్రాచీన భారత్ దేశంలో చట్టపరమైన పరిపాలనా వివరణ ఉన్నదని తెలిపారు. దక్కన్ ప్రాంతంలో రచించిన అపస్తంభధర్మసూత్రాలను ఆమె ప్రస్తావించారు. దేశం ఉన్నత న్యాయ సంప్రదాయాన్ని పట్టభద్రులు గుర్తు ఉంచుకోవాలని ఆమె ఉద్బోధించారు. విజయవంతమైన వృత్తి జీవితాన్ని పొందాలనుకునే న్యాయ నిపుణుల కోసం విలువలను పాటించాలని సూచించారు. మన రాజ్యాంగ విలువలో కీలకమైన సామాజిక న్యాయం అనే భావనను లోతుగా అర్థం చేసుకోవాలన్నారు.

ఈ నెట్‌వర్క్ మహిళలపై అఘాయిత్యాలను అరికట్టడానికి, అలాంటి అఘాయిత్యాల కేసులను ఎదుర్కోవడానికి సంఘటిత ప్రయత్నాలు చేయడానికి ఎంతో పని చేయగలదు అన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తంచేశారు. నల్సార్ గ్రాడ్యుయేట్‌లు సామాజిక న్యాయం అభివృద్ధికి సమర్థవంతమైన సాధనంగా ఉండాలని ,మన జాతీయ లక్ష్యాలను సాకారం చేసుకునేందుకు విలువైన సహకారం అందించాలని కోరుతూ ఆమె తన ప్రసంగాన్ని ముగించారు. నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా వైస్ ఛాన్సలర్ ప్రొ.కృష్ణదేవరావు తన సంక్షిప్త స్వాగత ప్రసంగంలో వికలగుల హక్కుల చట్టాలు,

బాలల హక్కులు, ఖైదీల హక్కులు సంస్కరణల రంగాలలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో నల్సార్స్ సాధించిన విజయాలను గురించి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయానికి ఆర్థిక సహాయం అందించినందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అంతర్విభాగ అధ్యయనాలు చేయడం ఆధునిక విద్యారంగంలో చాలా ప్రధానం అని, నల్సార్ బోధనా అభ్యసన పరిశోధన కార్యక్రమాన్ని విస్తరించడానికి, యూనివర్శిటీ విద్య విభాగాలను వైవిధ్యపరచడానికి ఉదారంగా సహాయం అందించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా 57 బాగారు పతకాలను రాష్ట్రపతి బహూకరించారు.

బీ ఏ ఎల్ ఎల్బిఈ కి చెందిన భవ్య జోహారి డి పది బంగారు పతకాలతో బంగారు పతకాల పట్టికలో అగ్రస్థానంలో ఉండగా, అదే తరగతికి చెందిన కుమారి అషి ఏడు పతకాలతో రెండవ స్థానంలో నిలిచారు. నల్సార్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ జస్టిస్ అలోక్ ఆరాధే, గౌరవ అతిథి, గౌరవనీయులైన జస్టిస్ పి.ఎస్. నరసింహ, భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి పట్టభద్రులైన విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో మొత్తం 582 డిగ్రీలను ప్రదానం చేశారు. వాటిలో ఎనిమిది పీహెచ్‌డీలు, లా మరియు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో వరుసగా 68 మరియు 48 మాస్టర్స్ డిగ్రీలు ఉన్నాయి, 115 మరియు 28బ్యాచిలర్స్ డిగ్రీ ఇన్ లా మరియు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ల లో , ప్రదానం చేయబడ్డాయి.

ఆనంద ఉత్సాహాలతో స్నాతకోత్సవం ముగిసింది.తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నరసింహలు పాల్గొన్నారు. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా ఛాన్సలర్ అలోక్ ఆరాధే ఈ స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించారు. స్నాతకోత్సవ ఊరేగింపునకు ప్రొఫెసర్.ఎన్.వాసంతి రిజిస్ట్రా నల్సార్ విశ్వవిద్యాలయం నేతృత్వం వహించారు.అంతకు ముందు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి.. గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, సీఎస్ శాంతి కుమారి, డీజీపీ జితేందర్ స్వాగతం పలికారు. రాష్ట్రపతి రాకతో నగరంలో పలుచోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.

# పేదల కన్నీళ్లపై అభివృద్ధి ఎలా సాధ్యం

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేదల ఇండ్లు కూల్చి మూసీపై పెద్ద భవనాలకు అనుమతి ఇస్తామంటున్నారని దుయ్యబట్టారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల బృందం బాధితుల వద్దకు వస్తుందన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలను ఇబ్బంది పెట్టలేదని చెప్పారు. సీఎం రేవంత్ అనాలోచిత నిర్ణయాలతో పాలన చేస్తున్నారని విమర్శించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్న అంశంపై దృష్టి సారించాలని హితవు పలికారు. ప్రజలు రోగాలబారిన పడుతున్నప్పుడు వాటిపై దృష్టి పెట్టే ఆలోచన ముఖ్యమంత్రి చేయలేదని విమర్శించారు. హైదరాబాద్ ఖ్యాతిని సీఎం రేవంత్ దెబ్బ తీస్తున్నారని చెప్పారు. అఖిలపక్ష సమావేశం నిర్వహించిన తర్వాతే మూసీపై ముందుకు వెళ్లాలని డిమాండ్ చేశారు. కూకటపల్లిలో హైడ్రా బాధితురాలు బుచ్చమ్మది ఆత్మహత్య కాదని, అది రేవంత్ రెడ్డి చేసిన హత్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముగ్గురు బిడ్డలకు ఇల్లు కట్టించి పెండ్లిళ్లు చేసిందని, ఆ ఇల్లు కూలగొడితే తన బిడ్డల భవిష్యత్తు ఏం అవుతుందని బాధతో ఆత్మహత్య చేసుకుందని వాపోయారు. మొన్న కూడా ఒక ఆమె ఇల్లు కూలకొట్టే సరికి గుండె పోటుతో చనిపోయిందన్నారు. ఇవ్వన్నీ రేవంత్ రెడ్డి పిచ్చి నిర్ణయాల వల్లే జరుగుతున్నాయన్నారు. రాహుల్ గాంధీ హర్యానా ఎన్నికల ప్రచారంలో బుల్డోజర్ రాజ్ నహి చలేగా అంటూ ప్రచారం చేస్తున్నాడని, మరి తెలంగాణలో ఏం జరుగుతున్నదని ప్రశ్నించారు. నేడు తెలంగాణలో కూడా బుల్డోజర్ రాజ్యం నడుస్తుందన్నారు. ముందు తెలంగాణకు వచ్చి బుల్డోజర్లు ఆపి ఆ తరువాత బుల్డోజర్ రాజ్ నహి చలేగా అంటూ ఇక్కడ ప్రచారం చేయాలన్నారు. హైడ్రా బాధితులంతా తమ కుటుంబ సభ్యులని, మీకోసం తెలంగాణ భవన్ తలుపులు ఎప్పుడు తెరిచే వుంటాయన్నారు. ఎప్పుడైనా రావచ్చని, తాము మీ వెంటే ఉంటామని భరోసానిచ్చారు. బాధితులకు రక్షణ కవచంలా ఉంటామని చెప్పారు. లీగల్ సెల్ బాధితులకు అండగా ఉంటుందని చెప్పారు.హైదరాబాద్ మహానగరంలో చెరువులు,నాలాలను ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. నగర వ్యాప్తంగా వేలాది ఇళ్లను ఇప్పటికే నేలమట్టం చేసింది. దీంతో లక్షలాది మంది బాధితులుగా మారారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష బీఆర్‌ఎస్ పార్టీ అగ్రనేతలను కలిసి.. తమ గోడు చెప్పుకునేందుకు వారంతా శనివారం ఉదయం ఆ పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు.ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు హరీశ్‌రావుతోపాటు సబితా ఇంద్రారెడ్డికి వారు.. తమ గోడు వినిపించారు. ఈ సందర్భంగా వారి ఆవేదన విన్న హరీశ్‌రావు కాస్త ఎమోషనల్ అయ్యారు. బీఆర్‌ఎస లీగల్ సెల్ మీకు అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా బాధితులకు వారు హామీ ఇచ్చారు. మరోవైపు అక్రమ నిర్మాణాల

# మహిళనే యజమాని

(మొదటి పేజి తరువాయి)

ఇతర రాష్ట్రాల కార్డుల రూపకల్పన, జారీలో ఉన్న మేలైన అంశాలను స్వీకరించాలన్నారు.
ఫ్యామిలీ డిజిటల్ కార్డులకు సమాచార సేకరణ, వాటిలో ఏయే వివరాలు పొందుపర్చాలి, అప్‌డేట్‌కు సంబంధించిన వివరాలను నివేదిక రూపంలో ఆదివారం సాయంత్రంలోగా సిద్ధం చేసి మంత్రివర్గ ఉపసంఘానికి అందించాలన్నారు. ఉపసంఘం సూచనల మేరకు సమగ్ర జాబితాను సిద్ధం చేసి ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక గ్రామీణ, ఒక పట్టణ ప్రాంతాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయాలన్నారు.

# రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తేవాలి

(మొదటి పేజి తరువాయి)

గత ఎన్నికల్లో ఓటమి చవిచూసిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను ఎంపీలు, ఎమ్మెల్యేలుగానే పార్టీ పరిగణిస్తోందని చెప్పారు. అందువల్ల ఎన్నికల్లో ఓడిన నేతలు కూడా పార్టీ పటిష్టానికి పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 10 లక్షల మందిని సభ్యులుగా చేర్చారని.. అక్టోబర్ 15 వరకు చేపడుతున్న సభ్యత్వ నమోదులో భాగంగా 50 లక్షల మందికిపైగా సభ్యులను చేర్పించేలా కృషి చేయాలన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు 77 లక్షల ఓట్లు రావడంతోపాటు 8 ఎంపీ సీట్లు గెలిచినందున... పడిన ఓట్లలో 75 శాతం మందిని పార్టీ సభ్యులుగా చేర్పించడం పెద్ద కష్టమేమి కాకూడదన్నారు.
అత్యధిక సభ్యత్వాలను చేయించిన వారికే పదవులు దక్కుతాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏర్పడిన రాజకీయ పరిస్థితులు, పార్టీ పటిష్టానికి చేపడుతున్న చర్యలను గురించి పార్టీ నేతలను అడిగి తెలుసుకున్నట్టు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీని చేయనందున ఈ నెల 30న పార్టీ ఆధ్వర్యంలో రైతు హామీల సాధన పేరిట దీక్ష నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర నేతలు నడ్డాకు వివరించారు.ఈ సమావేశం ముగిశాక బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కాసం వెంకటేశ్వర్లు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ సభ్యత్వ నమోదుకు మంచి స్పందన వస్తోందని నడ్డా ప్రశంసించారన్నారు. నడ్డాతో భేటీలో పార్టీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు కె. లక్ష్మణ్, కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎం.రఘునందన్‌రావు, గోడెం నగేష్, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి పాల్గొన్నారు.

# హిజ్బొల్లా చీఫ్ సయ్యద్ హసన్ నస్రల్లా మృతి

లెబనాన్ మిలిటెంట్ సంస్థ హిజ్బొల్లా అధినేత సయ్యద్ హసన్ నస్రల్లా ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో హతమయ్యాడు. నస్రల్లా తమ దాడుల్లో మరణించాడని ఇజ్రాయెల్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించగా... తాజాగా హిజ్బొల్లా కూడా ఆ విషయాన్ని నిర్ధారించింది. శత్రువుపై జిహాద్ కు తమ నాయకత్వం కట్టుబడి ఉందని... గాజా, లెబనాన్ లకు తమ మద్దతు కొనసాగుతుందని ఈ కరడుగట్టిన ఉగ్రవాద సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది.
లెబనాన్ రాజధాని బీరూట్ శివార్లలో ఉన్న హిజ్బొల్లా ప్రధాన స్థావరంపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించింది. ఇజ్రాయెల్ యుద్ధ విమానాల దాడుల్లో ఆరుగురు మృతి చెందగా, 91 మంది గాయపడ్డారు. మృతుల్లో హసన్ నస్రల్లా ఉన్నట్టు ఇజ్రాయెల్ సర్వ సైన్యాధికారి లెఫ్టినెంట్ జనరల్ హెర్జి హలేవి ప్రకటించారు. గత 32 ఏళ్లుగా నస్రల్లా హిజ్బొల్లాలో అన్నీ తానై వ్యవహరించాడని, నిర్ణయాధికారం నస్రల్లాదేనని వివరించారు. వేల సంఖ్యలో ఉగ్రవాద చర్యలతో ఇజ్రాయెల్ పౌరులు, సైనికుల మృతికి కారకుడయ్యాడని, ప్రపంచవ్యాప్తంగా దాడులకు సూత్రధారిగా నిలిచాడని హలేవీ తెలిపారు.

# దేశ ప్రయోజనాలే మిన్నగా బతికిన వ్యక్తి ఏచూరి



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28,(జర్నలిస్టు వార్త):
రాజకీయంగా ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా దేశ ప్రయోజనాలే మిన్నగా జీవితాంతం బతికిన వ్యక్తి సీతారాం ఏచూరి అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.ఎన్డీయేకు వ్యతిరేకంగా ఏర్పడిన ఇండియా కూటమిని ఐక్యంగా ఉంచి, బలంగా ముందుకు తీసుకెళ్లడంలో తెరవెనుక ఏచూరి కీలక పాత్ర పోషించారని తెలిపారు. శనివారం, ఇక్కడ తాల్‌కటోరా స్టేడియంలో సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభను ఆ పార్టీ నిర్వహించింది. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడారు. ఏచూరికి తాను స్నేహితుడిని అయినందుకు గర్వంగా ఉందన్నారు.

# కాంగ్రెస్ కొరివితో తల గోక్కుంటోంది



హైదరాబాద్:సెప్టెంబర్ 28,(జర్నలిస్టు వార్త):
చెరువుల్లో అక్రమ నిర్మాణాలపై ఫోకస్ పెట్టిన హైడ్రా జెట్‌స్పీడులో కూల్చివేతలు చేపట్టింది. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో పేదలకు చెందిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో హైడ్రాపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా హైడ్రా కూల్చివేతలపై కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. హైడ్రా తీరుపై కేంద్ర మంత్రి స్వయంగా పాట పాడి వినిపించారు. 'పోరాణి ఇంకా ఆరలేదు. తోరణాల కల వాడనేలేదు అంటూ పాట పాడి సెటైర్లు విసిరారు. ఇప్పటి వరకు జరిగిన కూల్చి వేతలన్నీ హిందువులవే అంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. ముస్లింలకు సంబంధించిన ఏ ఒక్క బిల్డింగ్ కూల్చలేదన్నారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ కొరివితో తల గోక్కుంటోందని అన్నారు. హైడ్రాకు బీజేపీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. కానీ హైడ్రా నిర్ణయం వల్ల పేదలు రోడ్డున పడ్డారని మండిపడ్డారు. రేపు మూసీ వల్ల పేద ప్రజలకు తీరని అన్యాయం జరగనుందన్నారు. మూసి పేరిట లేని ఇబ్బందులు తెస్తున్నారని తెలిపారు. గతంలో ఒకాయన ఇలా అని ఫామ్ హౌస్ లో పడుకున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. జీతాలు ఇవ్వడానికి, రుణమాఫీ, ఆరు గ్యారెంటీలకు డబ్బులు లేవని.. లోకల్ బాడి ఎన్నికల్లో కాంగ్రెస్ పూర్తిగా డౌన్ అవుతుందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ఒకటే గతి పడుతుందని హెచ్చరించారు. తెలంగాణ మరో శ్రీలంక కాబోతోందంటూ కేంద్రమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ నిధులే అంశంగా ఎన్నికలకు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు సిద్ధమా అంటూ సవాల్ విసారారు. గతంలో ఇచ్చిన నిధులపై లోకల్ బాడి ఎన్నికలకు రావాలి అంటూ రెండు పార్టీలకు బండి ఛాలెంజ్ విసిరారు. బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని మనవి చేశారు. అలాగే హిందువులపై జగన్ మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి నైతికంగా ఫెయిల్ అయ్యారన్నారు. మక్కా , వాటికన్ సిటీలకు వెళితే కొన్ని నిబంధనలు ఉంటాయని.. దానిమీద మాట్లాడే దమ్ము జగన్మోహన్ రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు. హిందువులపై మాట్లాడి జగన్‌మోహన్ రెడ్డి మరింత అపవాదు మూటగట్టు కున్నారన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో దళితులకు గుడి ప్రవేశం ఇవ్వలేదని.. అదే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ఫాలో అవుతున్నారన్నారు. మదర్సలపై మాట్లాడే అర్హత ఒవైసీకి లేదన్నారు. ఓల్డ్ సిటీ న్యూ సిటీ ఎందుకు కాలేదని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్.. బండి సంజయ్‌ను బచ్చగాడు అన్నాడు.. బచ్చగాడి దమ్ము ఏంటో చూశారు అంటూ బండి సంజయ్ పేర్కొన్నారు.

# మాదిగలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే

- మాలల ఓట్లతోనే గెలిచానని విర్రవీగుతున్న కేఆర్
- తక్షణమే రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో గెలిచి చూపించాలి
- ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ



పర్వతగిరి, సెప్టెంబర్ 28,(జర్నలిస్ట్ వార్త): మాదిగలపై అనేచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాదిగలకు క్షమాపణ చెప్పాలని బిర్రు మహేందర్ మాదిగ అన్నారు. శనివారం పర్వతగిరి మండల కేంద్రంలో ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ధర్మయ్య మాదిగ అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా మహేందర్ మాదిగ మాట్లాడుతూ కేవలం మాలల ఓట్లతోనే గెలిచానని చెప్పిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తక్షణమే ఎమ్మెల్యే పదవి భాధ్యతలను రాజీనామా చేసి, మళ్లీ ఎన్నికల్లో బరిలో నిలబడి గెలిచి చూపించాలని సవాలు విసిరారు. రాజ్యాంగ బద్ధమైన ఎమ్మెల్యే పదవి భాధ్యతల్లో ఉండి, రాజ్యాంగం మీద ప్రమాణం చేసి, నిండు అసెంబ్లీలో ఏ కులానికి, ఏ మతానికి, ఏ వర్గానికి అనుకూలంగా ఉండనని, అన్ని కులాలను సమానంగా చూస్తానని, భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేశారు. ఇప్పుడు కేవలం ఒక మాల మహానాడు అధ్యక్షుడిగా మాట్లాడుతున్న కేఆర్ నాగరాజు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంద కృష్ణ మాదిగ ఏనాడు మాలలకు టికెట్ ఇవ్వద్దని చెప్పలేదన్నారు. కేవలం జనాభా దామాషా ప్రకారం మాత్రమే మాదిగలకు టికెట్లు ఇవ్వాలని మంద కృష్ణ మాదిగ కోరినట్లు గుర్తు చేశారు. ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, ఎమ్మెల్యే వివేక్ తమకు మంత్రి పదవి తెచ్చుకోవడం కోసం బయటికి మాలల కోసం మాట్లాడుతున్నట్టు మాల సమాజాన్ని నమ్మిస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. మాల సమాజం అలర్ట్ గా ఉండాలని ఆయన మాల సమాజానికి విజ్ఞప్తి చేశారు. గద్దర్ పైన పోలీసులు కాల్పులు జరిపినప్పుడు కె ఆర్ నాగరాజ్ ఎందుకు ఖండించలేదని అన్నారు. గద్దర్ పైన కాల్పులు జరిగినప్పుడు ఎవరు మాట్లాడకున్నా, మంద కృష్ణ మాదిగ గద్దర్ పైన జరిగిన కాల్పులను ఖండించి, గద్దర్ కు అండగా నిలబడ్డారని ఆయన గుర్తు చేశారు. మంద కృష్ణ మాదిగ పోరాటం చేసింది కేవలం మాదిగల కోసమే కాకుండా, మాలలకు ఎక్కడ అన్యాయం జరిగిన అక్కడ మాలల పక్షాన నిలబడి మంద కృష్ణ మాదిగ పోరాటం చేశారని అన్నారు. కె.ఆర్ నాగరాజు మొన్న హైదరాబాద్ మాల ఉద్యోగస్తుల మీటింగ్ లో మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ చట్టాన్ని కేవలం మాదిగలు వాడుకుంటూ, దానిని నిర్వీర్యం చేస్తున్నారని మాట్లాడడాన్ని బిర్రు మహేందర్ మాదిగ ఖండించారు. అసలు ఎస్సీ,ఎస్టీ చట్టాన్ని కాపాడిందే మంద కృష్ణ మాదిగ అని గుర్తు చేశారు. 2018 లో ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని కాపాడుకోవడం కోసం ఇదే వరంగల్ ప్రకాశ్ రెడ్డి పేటలో మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ,ఎస్టీ ప్రజలను ఏకం చేసి, లక్షలాది మందితో మీటింగ్ పెట్టి, ఎస్సీ,ఎస్టీ చట్టం నిర్వీర్యం కాకుండా కాపాడింది మంద కృష్ణ మాదిగ అని గుర్తు చేశారు. కె ఆర్ నాగరాజు బేషరత్ గా మాదిగలకు, మందకృష్ణ మాదిగ కు క్షమాపణ చెప్పి, తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం కె.ఆర్ నాగరాజు మీద మాదిగల ఉద్యమం ఉధృతం చేస్తామని కేఆర్ నాగరాజ్ వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఏ మాదిగ బస్తీలోకి రాకుండా మాదిగలు అడ్డుకొని, తరిమికొట్టే రోజులు వస్తాయని హెచ్చరించారు. సుప్రీంకోర్టు ఎస్సీల వర్గీకరణకు అనుకూలంగా ఇచ్చిన తీర్పును అవహేళన చేస్తూ మాట్లాడిన కేఆర్ నాగరాజు మాటలను తక్షణమే సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని, కెఆర్ నాగరాజు మీద చర్యలు తీసుకోవాలని, సుప్రీం కోర్టును విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనుకూలంగా నిండు అసెంబ్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీల వర్గీకరణ చేస్తానని మాట ఇచ్చినా, రేవంత్ రెడ్డి మాటను బేకాతర్ చేస్తూ, రేవంత్ రెడ్డిని అవహేళనగా మాట్లాడిన కేఆర్ నాగరాజ్ పైన రేవంత్ రెడ్డి చర్యలు తీసుకొని, కాంగ్రెస్ పార్టీ నుండి కేఆర్ నాగరాజును సస్పెండ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ మాదిగ, జంగిలి బాబు మాదిగ, చిన్నపాక శ్రీనివాస్ మాదిగ, డాక్టర్ జిల్లా శ్రీనివాస్ మాదిగ, జీడి గట్టయ్య మాదిగ, బొట్ల మధు మాదిగ, వెంకన్న మాదిగ, భాస్కర్ మాదిగ, యుగేందర్ మాదిగ, అశోక్ మాదిగ, బొట్ల శ్రీకాంత్ మాదిగ, చిన్నపెల్లి అజయ్ మాదిగ, సంకినేని అనిల్ మాదిగ, తదితరులు బిఆర్ఎస్, బిజెపి, అంబేద్కర్ సంఘం, స్వేరోస్, ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## గ్రామ పంచాయితీలు తనిఖీ చేసిన జిల్లా అధికారి

పర్వతగిరి, సెప్టెంబర్ 28,(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండల పరిధిలోని పలు గ్రామ పంచాయితీలలో శనివారం జిల్లా పంచాయతీ అధికారి రామ్ రెడ్డి తనిఖీ చేశారు. ఎంపిడిఓ శంకర్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామ పంచాయతీల తనిఖీలో భాగంగా మండలంలోని అనంతారం, శ్రీనగర్, మల్యాతండా, గూగులోతు తండా, జమాల్ పూర్, నారాయణ పూర్, దూపతండా గ్రామాలు పర్యటించినట్లు తెలిపారు. గ్రామాల్లో పంచాయతీ రికార్డులు, డంపింగ్ యార్డు, శ్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీ, పారిశుధ్యం పనులు, తెలంగాణ క్రీడా ప్రాంగణం, ప్లాంటేషన్ పనులు పరిశీలించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి రామ్ రెడ్డి, ఎంపీఓ పాక శ్రీనివాస్ ఏపిఓ సుశీల్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు దివ్య, ప్రియాంక, రాజు, అరుణ, శ్వేత, సుమలత, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న శ్రీ కమలానంద భారతి




వరంగల్ బ్యూరో, సెప్టెంబర్ 28,(జర్నలిస్ట్ వార్త): భద్రకాళి అమ్మవారిని శ్రీ భువనేశ్వరి పీఠాధిపతులు శ్రీశ్రీ కమలానంద భారతి స్వామి ఆలయానికి విచ్చేసి శనివారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన శ్రీ కమలానంద భారతి స్వామి వారిని ఆలయ పర్యవేక్షకులు శ్రీ అద్దంకి విజయ్ కుమార్ అర్చకులు శ్రీ ఎల్లంబట్ల సురేష్ శర్మ శ్రీ తాతాభట్ల నరసింహ శర్మ వేద పాఠశాల విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా గోశాలలో గో ప్రదక్షిణ జరిపి అనంతరం ఆదిశంకరాచార్యులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింప చేశారు. దేవాలయ మహా మండపంలో స్వామివారు భక్తులను ఉద్దేశించి, తమ అనుగ్రహభాషణం తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యక్షులు నేలకొండ భాస్కరరావు, వరంగల్ విభాగ్ సహ ప్రముఖ్ శ్రీరామ్ ఉదయ్ కుమార్, వరంగల్ మహానగర్ అధ్యక్షులు కేశిరెడ్డి జైపాల్ రెడ్డి, వరంగల్ మహానగర్ సహకార్యదర్శి ఎడెల్లి సందీప్ రెడ్డి, బజరంగ్ దళ్ సంయోజక్ కొల్లూరి ఆదిత్య సాయి,సాహ సంయోజఖ్‌దీకొండ ప్రదీప్, ధర్మజాగరణ ప్రముఖ్ సాయిరాం శర్మ,విశ్వవిద్యాలయ ప్రఖండ అధ్యక్షులు తోకల ఓం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు సేవించి యువకుడు ఆత్మహత్య

రాయపర్తి, సెప్టెంబర్ 28,(జర్నలిస్ట్ వార్త): పురుగుల మందు సేవించి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన రాయపర్తి మండలం పెరికెడ్ గ్రామంలో చోటు చేసుకుంది. శనివారం ఎస్ఐ శ్రవణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పెరికెడ్ గ్రామానికి చెందిన ఉపేంద్ర యాకయ్య దంపతుల కుమారుడు మణికంఠ 18సం: జీవితంపై విరక్తి చెంది, గడ్డి మందు సేవించి, ఆత్మహత్య కు పాల్పడినట్లు తెలిపారు. అనంతరం బైక్ పై ఇంటికి వచ్చి, తాను గడ్డి మందు సేవించినట్లు తల్లిదండ్రులకు చెప్పాడు. తక్షణమే అప్రమత్తమైన కుటుంబ సభ్యులు అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వివరించారు. మృతుని తండ్రి యాకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎస్సై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బాధిత కుటుంబానికి చేయూత ఫౌండేషన్ ఆర్థిక సహాయం



రాయపర్తి, సెప్టెంబర్ 28,(జర్నలిస్ట్ వార్త):రాయపర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన ఐత కంతుల యాకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం మృతుని కుటుంబాన్ని సందర్శించిన చేయూత ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి, 5, 500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ ప్రతినిధులు ఐత సంపత్, నల్ల యాకయ్య, ఐత మారుతీ, ఐత ఎరగాల బాబు, ఐత శ్రీనివాస్, ఐత మల్లేష్, పీరని యాకయ్య, ఐత రాజు తదితరులు పాల్గొన్నారు.


## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి





వరంగల్ బ్యూరో, సెప్టెంబర్ 28,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ( ఈవీఎంల)ను భద్రపరిచిన గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శనివారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాములను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రికార్డుల నిర్వహణ, భద్రతా చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తు పటిష్టంగా ఉండాలన్నారు. ఈ తనిఖీలో నాయబ్ తహశీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి**

వరంగల్ బ్యూరో, సెప్టెంబర్ 28,(జర్నలిస్ట్ వార్త): ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన ప్రత్యేక ప్రజవాణి కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి జిల్లా వైద్య ఆరోగ్య అధికారితో కలసి కలెక్టర్ దివ్యాంగులు, వయోవృద్దుల నుండి స్వయంగా వినతులు స్వీకరించారు. ఈ గ్రీవెన్స్ లో మొత్తం 13 దరఖాస్తులు రాగా, 4 డిఆర్డీఓ ,8 రెవిన్యూ, ఒక పౌరసరఫరాల శాఖ లకు చెందిన అర్జీలను సంబంధిత అధికారులకు సిఫారసు చేస్తూ, సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రత్యేక ప్రజావాణి కలెక్టర్, కలెక్టర్ ఏవో శ్రీకాంత్, జిల్లా ఉపాధి కల్పన అధికారి ఉమారాణి, డిఆర్డీఓ ఏవో పరమాత్మ తదితరులు పాల్గొన్నారు.



# బుచ్చమ్మ మృతి..హైడ్రా చేసిన హత్యే

## ఈటల రాజేందర్



కూకట్ పల్లి నల్లచెరువు హైడ్రా బాధితురాలు బుచ్చమ్మది ఆత్మహత్య కాదని ముమ్మాటికి ప్రభుత్వ హత్యనని మల్కాజ్‌గిరి బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. ఇది హైడ్రా చేసిన హత్యేనని, ఇకనైనా ప్రభుత్వం సృష్టిస్తున్న విధ్వంసాన్ని ఆపాలని ఈటల డిమాండ్ చేశారు. 'హైడ్రా భయంతో మహిళ ఆత్మహత్య' అని ఓ దినపత్రికలో వచ్చిన కథనాన్ని ట్విట్టర్‌లో పోస్ట్ చేసిన ఆయన హైడ్రాపై సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనిపై ఆయన బుచ్చమ్మ మరణం తీవ్రంగా బాధిస్తుందని, దీనికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి వహించాలని అన్నారు. వారి ఉసురు ఊరికే పోదని, అనాలోచిత నిర్ణయాలు, అడ్డగోలు కూల్చివేతలు ప్రజల ప్రాణాలు తీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.నల్లచెరువు దగ్గర వారికి ఉన్నది పట్టా భూమి అని, కష్టపడి ఇళ్లు కట్టి కూతుళ్లకు కట్నం కింద ఇచ్చుకున్నారని తెలిపారు. ఆ ఇళ్లు కూలగొడతామని అధికారులు బెదిరించడంతో ఆమె తనువు చాలించిందని అన్నారు. ఇది హైడ్రా చేసిన హత్యేనని మండిపడ్డారు. ఇక నల్లచెరువు దగ్గరికి నేను వెళ్ళినప్పుడు బుచ్చమ్మ ఆమె కూతుళ్ళు, అల్లుళ్ళు అందరూ వచ్చి భోరున ఏడ్చారని పేర్కొన్నారు. బాధ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుందని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు ధైర్యంగా ఉండాలని, తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అంతేగాక హైడ్రా పేరిట ప్రభుత్వం సృష్టిస్తున్న విధ్వంసం ఇకనైనా ఆపాలని ఈటల హెచ్చరించారు.

## యాదాద్రి విమానగోపురానికి బంగారు తాపడం

### కమిటీని వేసి అనుమతులు ఇచ్చిన ప్రభుత్వం

### భద్రచలం ఆయన విస్తరణకు భూసేకరణకు నిర్ణయం



యాదాద్రి,సెప్టెంబర్ 28,(జర్నలిస్టు వార్త):
యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవస్థానాన్ని దేదీప్యమానంగా తీర్చిదిద్దేందుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సారథ్యంలో జరిగిన సమావేశాల్లో పలు నిర్ణయాలు తీసుకున్నారు. మంత్రి చొరవతో దేవాలయ విమాన గోపురానికి బంగారు తాపడం పనులు ప్రారంభించేం దుకు సీఎం రేవంత్‌రెడ్డి అనుమతి ఇచ్చారు. వెంటనే ఆ పనులను ప్రారంభించాలని మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బంగారు తాపడం పనుల బాధ్యతలను స్మార్ట్ క్రియేషన్స్ కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ పనులు స్వామి బ్రహ్మోత్సవాల నాటికి ముందే 2025 మార్చిలోగా పూర్తి చేయాలని సూచించారు. ఈ పనులను నిరంతరం పర్యవేక్షించేందుకు దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ ఛైర్‌పర్సన్‌గా, దేవాదాయ శాఖ డైరెక్టర్ కన్వీనర్‌గా ప్రభుత్వ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ ప్రాజెక్ట్స్ సలహాదారు, వైటీడీఏ ఉపాధ్యక్షుడు జి.కిషన్‌రావు,యాదగిరిగుట్ట దేవస్థాన కార్యనిర్వహణాధి కారి, విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ సభ్యులుగా ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ బంగారు తాపడం పనులను పర్యవేక్షిస్తూ సూచనలు, సలహాలివ్వనున్నారు. ఈ మేరకు బంగారు తాపడం పనులు, ఈ పనుల పర్యవేక్షణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు సంబంధించి రెండు వేర్వేరు ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శ్రీసీతారామ చంద్రస్వామి దేవాలయ అభివృద్ధి, విస్తరణ పనుల నిమిత్తం భూసేకరణకు అనుమతులను మంజూరు చేస్తూ మరో జీవో జారీ చేసింది.

## మాదిగ జాతిని విమర్శించే నైతిక హక్కు ఎమ్మెల్యేకు లేదు

**- వర్గీకరణను ఆపడం ఎవ్వరికీ సాధ్యం కాదు**

**- వర్ధన్నపేట మాదిగ నాయకుల సమీక్ష సమావేశం**

**- వర్ధన్నపేట ఎమ్మెల్యే చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఈనెల 30న, మాదిగ సంఘాల ఆధ్వర్యంలో నిరసన సభ**



వర్ధన్నపేట, సెప్టెంబర్ 28,(జర్నలిస్ట్ వార్త):
వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎంఎంఆర్ ఫంక్షన్ హాల్లో మాదిగ సంఘల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం వివిధ పార్టీల మాదిగ నాయకులు సమావేశమైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధాన న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణపై అనుకూలమైన తీర్పు ఇవ్వడంతో కొంతమంది మాల నాయకులు ప్రజాప్రతినిధులు చేస్తున్న కుట్రకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మాదిగలపై చేసిన అనుచిత వాక్యాలకు మందకృష్ణ మాదిగ, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈనెల 30వ, తేదీన వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో 500 మందితో నిరసన సభ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో నిజానికి మాదిగ జాతి ఓట్లు వేసింది నీకు కాదు, కాంగ్రెస్ పార్టీపై అభిమానంతో వేశారు. అడ్డదారిలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యి మాదిగ బిడ్డల అవకాశాన్ని ఎత్తుకెళ్లిన దొంగ అంటూ విమర్శ చేశారు. మాదిగ బిడ్డలు తిండికి ఉన్న లేకున్నా, వాడ వాడన భారతరత్న మహానేత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేసుకొని, పూజించే జాతి బిడ్డలన్న సంగతి గుర్తు పెట్టుకోవాలన్నారు. ఎమ్మెల్యే నాగరాజు మాదిగ బిడ్డలైన మిమ్మల్ని గ్రామాల్లో తిరగనివ్వకుండా చేస్తారు. పోలీస్ ఉద్యోగిగా పనిచేసి, లాండ్ ఆర్డర్ పై అవగాహన లేని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సుప్రీంకోర్టు తీర్పు ధిక్కరించిన విధంగా మాలలను ఉసిగొల్పడం కరెక్ట్ కాదన్నారు. రాష్ట్రంలో మాజీ మాత్రులు కావొచ్చు, మాజీ ఎమ్మెల్యేలు కావొచ్చు ఏనాడు జాతుల మధ్య వైరుధ్యాలు పెట్టిన దాఖలాలైతే లేవన్నారు. ఎమ్మెల్యే నాగరాజు ప్రజాక్షేత్రంలో లేరు కాబట్టి కులాల మధ్య, అందులోను మాదిగ మాలల మధ్య గొడవలు పెట్టి, రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్న వ్యక్తి వర్ధన్నపేట ఎమ్మెల్యే అన్నారు.మాదిగ జాతిని గ్రామ గ్రామాన చైతన్య పరిచి, ఎమ్మెల్యే నాగరాజును అడ్డుకుంటామని చెప్పారు. మాదిగ జాతిని విమర్శించే నైతిక హక్కు ఆయనకు లేదన్నారు. ఇప్పటికైనా పూర్తి అవగాహనతో మాట్లాడాలని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణ చేస్తుందనే పూర్తి నమ్మకం తెలంగాణ రాష్ట్రంలోని మాదిగలకు ఉందని అన్నారు. ఎమ్మెల్యే లాంటి ఒక్కరిద్దరూ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడినంత మాత్రాన వర్గీకరణ ఆపడం ఎవరివల్ల కాదని గుర్తు చేస్తారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్షం దళిత నాయకులు, మిద్దెపాక రవీందర్, జన్ను రాజు, కంజర్ల రవి, వల్లందాసు కుమార్, జన్ను రాములు, తుల్ల కుమారస్వామి, జక్కి శ్రీకాంత్, శ్రీనివాస్, మహేష్, అంజయ్య, ఎల్లయ్య, వివేకానంద, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేర్పాటువాదం.. రక్తపాతానికి చోటులేదు

### బిజెపి పాలన కోరుకుంటున్న కాశ్మీర్‌లో ప్రజలు

### మూడో విడత ప్రచారాంలో ప్రధాని మోడీ



జమ్మూ,సెప్టెంబర్ 28,(జర్నలిస్టు వార్త):
తొలి రెండు విడతల పోలింగ్ అనంతరం జమ్మూకశ్మీర్లో తొలిసారి పూర్తి మెజారిటీతో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమైందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. అక్టోబర్ 1న తుది విడత పోలింగ్ నేపథ్యంలో శనివారంనాడిక్కడ జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ పాల్గొన్నారు. ఉగ్రవాదం, అవినీతి అంశాలకు సంబంధించి కాంగ్రెస్, దాని భాగస్వామ్య పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్, మెహబూబా ముఫ్తీ సారథ్యంలోని పీడీపీపై విమర్శలు గుప్పించారు. మొదటి రెండు విడతల పోలింగ్ సరళితో బీజేపీ తొలిసారి జమ్మూకశ్మీర్‌లో పూర్తి మెజారిటీ సాధించడం ఖాయమైంది. బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు. రెండు విడతల్లో ప్రజలు భారీగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో బీజేపీ గెలుపు తథ్యమైందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ప్రజల అభిమతంతో తొలిసారి జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పడనుందని, ఇక్కడ ఎన్నో ఆలయాలు ఉన్నాయని, ఈ అవకాశాన్ని వదులుకోవద్దని, బీజేపీ ప్రభుత్వం ప్రజల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తుందని భరోసా ఇచ్చారు. జమ్మూకశ్మీర్‌లోని కాంగ్రెస్, ఎన్‌సీ, పీడీపీల 'మూడు కుటుంబాల' పాలనతో ప్రజలు విసిగిపోయారని, ప్రజలు శాంతిని కోరుకుంటున్నారని ప్రధాని అన్నారు. అవినీతి, ఉద్యోగాల్లో వివక్ష తిరిగి చోటుచేసుకోరాదని, వేర్పాటువాదం, రక్తపాతానికి ఇంకెంత మాత్రం చోటులేదని ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడి ప్రజలు శాంతిని కోరుకుంటున్నారు. తమ పిల్లలకు మంచి భవిష్యత్తును ఆశిస్తున్నాను. ఆ కారణంగానే జమ్మూకశ్మీర్ ప్రజలు బీజేపీ పాలన రావాలని కోరుకుంటున్నారు' అని మోదీ అన్నారు.

## ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి..








### నల్లబెల్లి స్వచ్ఛతహి సేవా కార్యక్రమం... - వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ..







వర్ధన్నపేట, సెప్టెంబర్ 28,(జర్నలిస్టు వార్త): ప్లాస్టిక్ వాడకాన్ని వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ అన్నారు. వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో స్వచ్ఛతహి సేవా కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట మండలం, నల్లబెల్లి గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులకు, గ్రామ ప్రజలకు స్వచ్ఛత, పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం నల్లబెల్లి గ్రామ సెక్రెటరీ ఎస్ కె హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎంపిడిఓ గంట వెంకటరమణ పాల్గొని మాట్లాడుతూ ప్లాస్టిక్ ప్లేట్స్, గ్లాస్ సులను వాడకుండా స్టీల్ ప్లేట్లు, గ్లాసులు వాడకంపై స్టీల్ బ్యాంకు నిర్వహణ. చేసుకోవాలన్నారు.
ప్లాస్టిక్ బాటిల్స్ తో వేస్ట్ టు ఆర్ట్, గ్రామం యొక్క చిత్రపటం గీసి దానిలోని బ్లాక్ పాయింట్ ను గుర్తించడం (చెత్త పడవేసే ప్రదేశాలు). ఏర్పాటు చేసుకోవాలనీ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందికి, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బృందం చే వైద్య పరీక్షలు నిర్వహించి, సన్మాన కార్యక్రమం నిర్వహించారు.. గ్రామ మహిళా సమాఖ్య సభ్యులచే మానవహారం, స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.
ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ధనలక్ష్మి , ఈసీ రాజుగారు, పంచాయతీ కార్యదర్శి లు , కారోబార్ బిర్రు సుధాకర్, మపంచాయతీ సిబ్బంది బొందయ్యా, బాబు, ప్రభాకర్, సత్యం, బిర్రు పూలమ్మ, గ్రామంలో నీ అంగన్వాడీ టీచర్స్, ఆయలు, మహిళ సంఘాలు, సీ యే లు దయాకర్, సుమన్, వైద్య సిబంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఈ మార్క్ చూస్తే వణుకుతున్న హైదరాబాదీలు..




హైదరాబాద్: సెప్టెంబర్ 28,(జర్నలిస్టు వార్త): భాగ్యనగరంలో చెరువులు,నాలాలు, పార్కుల సమీపంలో ఉండే ఇళ్ల యజమానులు హైడ్రా పేరు చెబితేనే వణికిపోతున్నారు. ఎప్పుడు ఏ బుల్డోజర్ వచ్చి..తమ ఇంటిని కూల్చేస్తుందోనని భయంతో వణికిపోతున్నారు.ఈ భయానికి తోడు.. నగరవాసుల్లో కొత్త ఆందోళన ఒకటి మొదలైంది. ముఖ్యంగా మూసీ పరివాహక ప్రాంతంలోని ఇళ్లపై తాజాగా అధికారులు 'ఆర్ బి-ఎక్స్'అనే గుర్తు వేస్తున్నారు. సర్వే పేరుతో అనేక ఇళ్లపై ఈ గుర్తు వేశారు.ముందుగా సర్వే చేపట్టి..ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో వచ్చే ఇళ్లకు ఇలా ఆర్ బి-ఎక్స్ అని రాస్తున్నారని.. ఆ తర్వాత పోలీస్ బందోబస్తుతో బుల్డోజర్లతో వచ్చి.. తమ ఇళ్లను కూల్చేస్తారని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. అసలు ఈ ఆర్ బి- ఎక్స్ అంటే ఏంటో తెలుసుకుందాం.

### హైడ్రా అధికారులా?

మూసీ నది పరివాహక ప్రాంతంలో రెండుమూడు రోజులుగా కొందరు అధికారులు పర్యటిస్తున్నారు. మూసీ నది ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వచ్చే ఇళ్లను గుర్తించి వాటిపై ఆర్ బి-ఎక్స్ అని పెద్ద అక్షరాలతో పెయింట్ వేస్తున్నారు. తమ ఇళ్లను కూల్చేందుకు అధికారులు సర్వే చేసి.. నంబర్ వేస్తున్నారంటూ స్థానికులు భయపడి.. అధికారులపై తిరగబడుతున్నారు. అయితే,మార్కింగ్ వేస్తున్న వారు హైడ్రా అధికారులు కాదు. వారు రెవెన్యూ శాఖకు చెందిన వారు.మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌ను వరదల నుంచి రక్షించేందుకు, ఆక్రమణకు గురైన మూసీ నది పరివాహక ప్రాంతాలను పునరుద్ధరించి, కాలుష్య కోరల నుంచి మూసీని కాపాడేందుకు ప్రభుత్వం మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టింది.
అధికారులు ముందుగా మూసీ నది ఎఫ్‌టీఎల్ పరిధిని సర్వే చేశారు. అందులో దాదాపు 16 వేల నివాసాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు తేలింది. అందులో పేద, మధ్యతరగతి వారు నివసిస్తున్నారు. దీంతో ప్రభుత్వం.. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌లో భాగంగా ఎఫ్‌టీఎల్ పరిధిలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న పేదలకు ఉచితంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించింది. అందుకోసం ఇప్పటికే జీఓ కూడా జారీ చేసింది.అయితే డబుల్ బెడ్రూమ్‌లు ఎవరికి ఇవ్వాలనే దానిపై తాజాగా రెవెన్యూ అధికారులు సర్వే చేసి.. గుర్తించి ఇళ్లపై ఆర్ బి-ఎక్స్ అని రాశారు.ఆర్బీఎక్స్ అంటే'యువర్ బ్యాడ్ ఎక్స్ట్రీమ్ అంటే పునరావాసం కల్పించాల్సిన ఇల్లు అని అధికారులు తెలిపారు.

## తెలంగాణ జాతి గర్వించదగ్గ అద్భుతమైన కళాకారుడు పైడి జయరాజ్



హైదరాబాద్: సెప్టెంబర్ 28,(జర్నలిస్టు వార్త): వెండితెరపై తెలంగాణ కీర్తి పతాకం -పైడి జైరాజ్ అని, తెలంగాణ జాతి గర్వించదగిన అద్భుతమైన కళాకారుడు, దర్శకుడు, నటుడు, నిర్మాత పైడి జయరాజ్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. స్వాతంత్ర్యానికి పూర్వమే ముంబైకి వెళ్లి అక్కడ బాలీవుడ్‌లో తనదైన ప్రతిభతో ప్రత్యేక ముద్ర వేసి గొప్ప హీరోగా వెలుగొందారని, కరీంనగర్ నుంచి మొదలెట్టి హైదరాబాద్ వ్యాయామశాలలో శిక్షణ పొంది, జాతీయ చలనచిత్ర సీమను కొన్ని దశాబ్దాల కాలం పాటు ఏలిన గొప్ప నటుడు పైడి జైరాజ్ అని ఆయన అన్నారు. సినిమాల్లో నటించాలన్న తన కలను సాధించడం కోసం ఎన్నో కష్టాలను ఎదుర్కొని గెలిచిన జైరాజ్ జీవితం ఒక వ్యక్తిత్వ వికాస పాఠం అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కొనియాడారు. ఆయన స్ఫూర్తితో తెలంగాణలో సినీరంగంలో ఎదుగుదామనుకునే నవ యువ దర్శకులు, నటులు ముందుకెళ్లాలని ఆయన సూచించారు. పైడి జయరాజ్ 115వ జయంతి సందర్భంగా ప్రముఖ జర్నలిస్ట్,నంది పురస్కార గ్రహీత పొన్నం రవిచంద్ర, పైడి జయరాజ్ జీవితం పై రాసిన 'ద ఫస్ట్ యాక్షన్ హీరో ' పుస్తకాన్ని సచివాలయంలో శనివారం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. పుస్తక రచయిత పొన్నం రవిచంద్ర మాట్లాడుతూ పైడి జయరాజ్ 1980లోనే దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారాన్ని పొందారని, దాదాపు 130కి పైగా సినిమాల్లో హీరోగా నటించారని, మూకీ సినిమాల కాలంలోనే తెలంగాణ ప్రాంతం నుంచి ముంబైకి వెళ్లి ఆనాటి పృథ్వీరాజ్ కపూర్, శాంతారామ్,అశోక్ కుమార్ వంటి గొప్ప నటుల సరసన తనదైన ముద్రను వేసి తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగుర వేశారని ఆయన వివరించారు. ఆయన జీవిత చరిత్రను పుస్తకంగానే కాకుండా, డాక్యుమెంటరీగా కూడా తీశామని, దీనికోసం వందలాది ఫొటోగ్రాఫ్‌లను జైరాజ్ వారసుల నుంచి సేకరించి ఈ గ్రంథ రచన చేశామని పొన్నం రవిచంద్ర సిఎంకు వివరించారు. ఆయన పేరిట తెలంగాణ ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ ను ఏర్పాటు చేస్తే బాగుంటుందని వినతి పత్రం అందించారు. ఈ పుస్తకావిష్కరణలో రవాణా, బిసి అభివృద్ధి శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, భాషా సాంస్కృతిక శాఖ సంచా లకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, తిరుపతి ఇతరులు పాల్గొన్నారు.





# అబుదాబి వేదికగా

# ఐఫా సినీ పండగ



### సందడి చేసిన భారతీయ సినీ తారలు

ఐఫా 2024 సినీ పండగ అబుదాబి వేదికగా అంగరంగ వైభవంగా జరుగుతోంది. దక్షిణాది, ఉత్తరాది తారలు ఈ వేడుకలో సందడి చేస్తున్నారు. చిరంజీవి 'ఔట్ స్టాండింగ్ అచీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా' పురస్కారం' అందుకోగా సమంత వుమెన్ ఆఫ్‌ది ఇయర్ అవార్డును సొంతం చేసుకున్నారు. సినీరంగంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే ఐఫా అవార్డుల వేడుక అబుదాబి వేదికగా ఘనంగా జరగడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఈవెంట్‌లో బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్, కోలీవుడ్ నుంచి నటులు హాజరై సందడి చేస్తున్నారు. స్టార్ నటులు సమంత, రానా, వెంకటేశ్, బాలకృష్ణ, చిరంజీవి, ఐశ్వర్య రాయ్ బచ్చన్, కృతి సనన్, కీర్తి సురేశ్, మృణాల్ ఠాకూర్, నాని, ఏఆర్ రెహమాన్, ఊర్వశి రౌతేల, షాహిద్ కపూర్ తదితరులు సందడి చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట తెగ వైరల్‌గా మారాయి. గోల్డెన్ లెగసీ అవార్డును కరణ్‌జోహార్ చేతుల మీదుగా బాలకృష్ణ అందుకున్నారు. వేదికపై టాలీవుడ్ అగ్ర హీరోలైన చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేశ్ సందడి చేశారు. ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఔట్ స్టాండింగ్ అచీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా– చిరంజీవిఔట్ స్టాండింగ్ కాంట్రిబ్యూషన్ ఆఫ్ ఇండియన్ సినిమా – ప్రియదర్శన్, ఉమెన్ ఆఫ్ ది ఇయర్ – సమంతగోల్డెన్ లెగసీ అవార్డు – బాలకృష్ణ, ఉత్తమ చిత్రం (తమిళం) – జైలర్‌కు దక్కాయి.




# అమరన్...మేజర్ ముకుంద వరదరాజన్ జీవితం




శివ కార్తికేయన్, సాయిపల్లవి జంటగా నటిస్తోన్న చిత్రం 'అమరన్' . ఉగ్ర దాడిలో అమరుడైన మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవితం ఆధారంగా దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి రూపొందిస్తున్న చిత్రమిది. శివ కార్తికేయన్ ముకుంద్ పాత్ర పోషిస్తుండగా ఆయన సతీమణి ఇందు రెబెకా పాత్రలో సాయిపల్లవి నటిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా సాయిపల్లవి రోల్‌ను పరిచయం చేస్తూ చిత్రబృందం శుక్రవారం ఓ స్పెషల్ వీడియో షేర్ చేసింది. ఇందుగా సాయిపల్లవి యాక్టింగ్ చూసి సినీప్రియులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె వారికి ధన్యవాదాలు చెప్పారు. అనంతరం తన రోల్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నేను ఇప్పటివరకూ బయోపిక్‌లో నటించలేదు. వచ్చిన ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ.. పాత్రను అర్థం చేసుకొని.. దానికి అనుగుణంగా వర్క్ చేశా. భావోద్వేగాలకు పూర్తి న్యాయం చేయాలనుకునేదాన్ని. 'అమరన్' ఆఫర్ వచ్చిన తర్వాత ఈ రోల్‌కు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలనుకున్నా. ముకుంద్ సతీమణి ఇందు రెబెకాను కలిశా. ఆమెతో ఎన్నో విషయాల గురించి మాట్లాడా. పాత్రకు సంబంధించిన ఎమోషన్స్ గురించి అవగాహన పొందా అని సాయిపల్లవి తెలిపారు. శివ్ అరూర్, రాహుల్ సింగ్ రాసిన 'ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్' అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ జీవిత కథ ఆధారంగా రూపొందిన చిత్రమిది. రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ పతాకంపై కమల్‌హాసన్ దీనిని నిర్మిస్తున్నారు. జీవీ ప్రకాశ్ స్వరాలు అందిస్తున్నారు. ఆర్మీ ఆఫీసర్ పాత్ర పోషించేందుకు తొలుత చాలా కష్టమనిపించిందని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పారు శివ కార్తికేయన్. కశ్మీర్ వెళ్లి సైనికుల బాధ్యతల గురించి తెలుసుకున్నానని, వారి కష్టం ముందు తాను పడిన శ్రమ తక్కువ అనిపించిందన్నారు. 'అమరన్' కథ విన్నాక నిద్ర పట్టలేదని, ఎలాగైనా ఆ స్టోరీని తెరకెక్కిం చాలని నిర్ణయించుకున్నట్టు గతంలో ఓ ప్రెస్‌మీట్‌లో తెలిపారు. అక్టోబరు 31న తెలుగు, తమిళంలో విడుదల కానుంది. తెలుగు రాష్ట్రాల్లో సుధాకర్ రెడ్డి, నిఖిత రెడ్డి సంయుక్తంగా శ్రేష్ట్ మూవీస్ పతాకంపై విడుదల చేస్తున్నారు.

# దేవరలో జాన్వీ నటనకు బాయ్‌ఫ్రెండ్ ఫిదా






ఎన్టీఆర్– జాన్వీకపూర్ జంటగా నటించిన చిత్రం 'దేవర' శుక్రవారం ప్రేక్షకుల ముందుకువచ్చింది. తాజాగా దీనిని జాన్వీకపూర్ బాయ్‌ఫ్రెండ్ శిఖర్ పహరియా వీక్షించారు. జాన్వీ యాక్టింగ్‌కు ఆయన ఫిదా అయ్యారు. ఆమె స్క్రీన్ ప్రజెన్స్‌కు మైమరిచిపోయారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ 'దేవర' నుంచి జాన్వీకపూర్ ఫొటో షేర్ చేసిన ఆయన.. 'నేనేమైనా కలలో ఉన్నానా?' అని కామెంట్ చేశారు. ప్రస్తుతం ఇది నెటిజన్ల దృష్టిని బాగా ఆకర్షిస్తోంది. మీ రిలేషన్ గురించి త్వరగా అనౌన్స్ చేయండి అంటూ పలువురు కామెంట్స్ చేస్తున్నారు. మహారాష్ట్ర మాజీ సీఎం సుశీల్‌కుమార్ షిండే మనవడు శిఖర్‌తో జాన్వీ డేటింగ్‌లో ఉన్నట్లు ఎంతోకాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. బీటౌన్‌లో జరిగే పార్టీలు, తిరుమలకు కలిసి వెళ్లి రావడంతో ఈ ప్రచారం జోరందుకుంది. 'మైదాన్' ప్రమోషన్స్‌లో అతడి నిక్‌నేమ్‌తో కూడిన నెక్లెస్‌ను జాన్వీ ధరించడంతో ఆ వార్తలకు బలం చేకూరినట్లైంది. 'కాఫీ విత్ కరణ్' కార్యక్రమంలో.. 'మీ స్పీడ్ డయిల్ లిస్ట్‌లో ఎవరి నంబర్లు ఉంటాయి?' అని హోస్ట్ ప్రశ్నించగా తన తండ్రి, చెల్లి, శిఖర్ పేరు చెప్పారు జాన్వీ. ఫ్లోలో ఆమె ఆ పేరు చెప్పడంతో వీరిద్దరి మధ్య మంచి రిలేషన్ ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తంచేశారు.'దేవర' విషయానికి వస్తే.. ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ తెరకెక్కించిన యాక్షన్ డ్రామా ఇది. జాన్వీకపూర్ కథానాయిక. ఇందులో ఆమె తంగం పాత్రలో కనిపించారు. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా నటించారు. ఎన్నో అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం తొలిరోజు మంచి వసూళ్లు అందుకున్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా సుమారు రూ.77 కోట్లు రాబట్టినట్లు టాక్.

# కృతి సనన్ కిల్లర్ లుక్

బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ చేసుకున్న అందాల భామ కృతి సనన్. ఈ అమ్మడు ఏడాదికి మూడు, నాలుగు సినిమాలతో ప్రేక్షకుల ముందుకొస్తోంది. కృతి సనన్ నటించిన 'తేరీ బాతోన్ మే ఐసా ఉలా జియా', 'క్రూ' సినిమాలు ఈ ఏడాది థియేటర్స్ లోకి వచ్చాయి. వీటిలో 'క్రూ' సినిమా కమర్షియల్ సక్సెస్ అందుకుంది. ఫీమేల్ ఒరియాంటెడ్ కథాంశంతో ఈ మూవీ ప్రేక్షకుల ముందుకొచ్చి ఆకట్టుకుంది. ఇదిలా ఉంటే 'దో పత్తి' అనే సినిమా నిర్మాణ దశలో ఉంది. ఈ సినిమాకి కృతి సనన్ ప్రొడ్యూసర్ గా కూడా వ్యవహరిస్తోంది. తెలుగులో సూపర్ స్టార్ మహేష్ బాబుకి జోడీగా '1:నేనొక్కడినే' సినిమాతో కృతి సనన్ నటిగా కెరియర్ స్టార్ట్ చేసింది. అయితే ఈ మూవీ ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. 'హీరోపంతి' మూవీతో అమ్మడు బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి అక్కడి నుంచి బ్యాక్ టూ బ్యాక్ సక్సెస్ లతో స్టార్ హీరోయిన్ గా మారిపోయింది. కృతి సనన్ ఇన్ స్టాగ్రామ్ లో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా గ్లామర్ ఫోటోషూట్ లని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేస్తూ ఉంటుంది. వీటికి లక్షల్లో లైక్స్ వస్తాయి. రెగ్యులర్ గా డిఫరెంట్ అవుట్ ఫిట్ లతో కృతి సనన్ తన ఫాలోవర్స్ కి కలర్ ఫుల్ గా ఎట్రాక్ట్ చేస్తూ ఉంటుంది. నెటిజన్లు కూడా కృతి సనన్ గ్లామర్ ఫోటోలని వీక్షిస్తూ ఉంటారు. వాటిపై తమదైన శైలిలో కామెంట్స్ పెడుతూ కృతి సనన్ అందంపై ప్రశంసలు కురిపిస్తారు. తాజాగా ఈ బ్యూటీ బ్లాక్ కలర్ లాంగ్ ఫ్రాక్ లో అదిరిపోయే స్టన్నింగ్ ఫోటోలని ఇన్ స్టాగ్రామ్ లో పంచుకుంది. ఈ ఫోటోలని ఏకంగా 4.43 లక్షల మంది ఇప్పటి వరకు లైక్ చేశారు. జలకన్య తరహాలో శరీరం మొత్తం కప్పేసిన ఈ అవుట్ ఫిట్ కృతి సనన్ అందానికి మరింత వన్నెలు అందిస్తోంది. ఒక్క నిమిషంలో జలకన్య అంటూ ఈ ఫోటోలకి కృతి సనన్ కామెంట్ మెన్షన్ చేసింది. ఫ్యాన్స్ నుంచి కృతి సనన్ అందానికి వావ్ అనే కామెంట్స్ వస్తున్నాయి






శంకర్ షణ్ముగం దర్శకత్వంలో మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ ఒక ప్రాజెక్ట్ ని ప్రకటించిన సంగతి అందరికి తెలిసిందే. ఈ చిత్రానికి గేమ్ ఛేంజర్ అనే టైటిల్ ని లాక్ చేసారు.ఈ చిత్రం తెలుగు, తమిళం మరియు హిందీలో డిసెంబర్ 20, 2024న విడుదల కానుంది. మూవీ మేకర్స్ రెండవ సింగిల్‌కి రా మచా మచా అనే టైటిల్ తో సెప్టెంబర్ 30న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. తాజాగా మూవీ మేకర్స్ ఈ సాంగ్ యొక్క ప్రోమోని విడుదల చేసారు. ఈ సాంగ్ ని థమన్ స్వరపరిచారు.ఈ సాంగ్ కి అనంత్ శ్రీరామ్, వివేక్, కుమార్ లిరిక్స్ అందించగా, గణేష్ ఆచార్య కొరియోగ్రఫీ అందించారు. ఈ పొలిటికల్ థ్రిల్లర్‌లో బాలీవుడ్ నటి కియారా అద్వానీ కథానాయికగా నటించింది. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో విడుదల కానున్న ఈ చిత్రంలో అంజలి, శ్రీకాంత్, ఎస్‌జె సూర్య, నవీన్ చంద్ర మరియు మరికొంతమంది కీలక పాత్రల్లో నటిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత దిల్ రాజు నిర్మించిన ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు.

# 'గేమ్ ఛేంజర్' నుండి రా మచా మచా ప్రోమో అవుట్